# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం । 10 । జూలై । 2024 । పేజీలు : 10




## గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

మహిళలకు మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు ఏర్పాటుకు ప్రోత్సాహం

కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి

ములుగు, సూర్య ప్రతినిధి జూలై 9 (మేజర్ న్యూస్): గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి రాష్ట్ర

మిగతా 2లో..





## సిపి, కలెక్టర్లను కలిసిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి

ఇనగాలకు శుభాకాంక్షలు తెలిపిన సిపి, కలెక్టర్లు

2 లో





8 లో

## కురుకుల్లా మాతగా దర్శనమిచ్చిన అమ్మవారు

నాలుగవ రోజుకు చేరుకున్న శాకంబరీ నవరాత్ర మహోత్సవ వేడుకలు






# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి**

**విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**



వరంగల్ టౌన్, జూన్ 09 , మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యఅందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ వరంగల్ పట్టణంలోని కరిమాబాద్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు. పుస్తకాలు, స్కూల్ యూనిఫాం ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా గుర్తించిన మౌళిక సదుపాయాలైన విద్యుత్తు, తాగునీరు, మరమ్మతులు పూర్తి అయ్యాయని, ఇంకను మిగిలియున్న టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా తరగతి గదులను, పాఠశాల ఆవరణ పరిశీలిస్తూ సమర్ధ నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు కల్పనతో పాటు పాఠశాలను ఆహ్లాదకరంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాధవి, జయ ప్రకాష్,ఆదర్శ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపి, కలెక్టర్లను కలిసిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి

**ఇనగాలకు శుభాకాంక్షలు తెలిపిన సిపి, కలెక్టర్లు**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 09, మేజర్ న్యూస్: కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇనగాల వెంకట్రాంరెడ్డి మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ , హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావిణ్యలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా, కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి . పావిణ్యలను కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మొదటి పేజీ తరువాయి..

పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు జిల్లాలో కలెక్టరేట్, ఏరియ ఆసుపత్రి, ఐటిడిఏ, రామప్ప దేవాలయం ఆవరణలలో మొత్తం నాలుగు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నామని, అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లాలో మొదటి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నా మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఈ సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు రుణాలు బ్యాంక్ లీకేజీ ద్వారా అందించడం జరుగుతుందని, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో





ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించడం జరుగుతుందని నూతనమైన ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే మహిళలు మి సేవ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీ ఫాంలు , సోలార్ లైట్స్, అదేవిధంగా 60 లక్షల పాఠశాల ఏక రూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించామని పేర్కొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్ లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని , నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లు దేశానికే ఒక బ్రాండ్ గా నిలవాలని, స్థానిక వనరులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ ను త్వరలోనే రూపొందిస్తామని, రానున్న ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందించడంతో పాటు మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటుకు అన్ని రకాల ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందించడంతోపాటు వడ్డీ లేని రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, మహేందర్ జి, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులు, ప్రియదర్శిని మహిళా పొదుపు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# మల్లికాంబలో ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి అన్నదానం, పండ్ల పంపిణీ**

హనుమకొండ, జూన్ 09 , మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను మంగళవారం హనుమకొండ బాల సముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సీతక్క ఉద్యమ సహచర దంపతులు కంకణాల విజయ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బోల్లారపు సదయ్య ముఖ్య అతిథిగా హాజరై నారు. కేంద్రంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ సదయ్య మాట్లాడుతూ సీతక్క ఉద్యమ ప్రస్థానం, రాజకీయ ప్రస్థానం ప్రజాసేవ తదితర అంశాలను మరోమారు వివరించారు. ఉద్యమంలో ముందుండి నడిచి పేదల కోసం భూస్వాములు పై పోరాడిన సీతక్క ప్రస్తుతం రాజ్యాంగ బద్ధంగా పదవులు పొంది ప్రజల మద్దతుతో మంత్రిగా ఎదిగి ప్రజాసేవకు అంకితమయ్యారని కొనియాడారు .రానున్న రోజుల్లో సీతక్క మరిన్ని ఉన్నత స్థాయి శిఖరాలు అధిరోహించాలని, పేదల పక్షాన పోరాడుతూ ఉండాలని వారి అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం సాధించాలని ఆకాంక్షించారు. సీతక్క ఉద్యమ కాలంలో పోరాటంతో పాటు కరోనా మహమ్మారి మీద కూడా అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. ఆ కాలంలో మారుమూల గిరిజన గుడాలకు తన స్వహస్తాలతో మోసుకెళ్లి దాన్యం అందించిందని గుర్తుచేశారు. ఆ సేవే ఆమెను మంత్రిని చేసిందని అన్నారు .రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలతో ప్రజల మధ్య నిలవాలి అన్నారు .ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు కంకణాల విజయ సంతోష్ దంపతులు మాట్లాడుతూ సీతక్క ఉద్యమ కాలం నుంచి ఇప్పటివరకు ఒకే



రకమైన మనస్తత్వంతో లక్ష్యసాధన ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. అనుక్షణం పేదల పక్షపాతిగా ఆలోచిస్తుందన్నారు. తను ఎన్ని పదవులు అధిరోహించిన నాటి నుంచి నేటి వరకు తనతో నడిచిన ఏ ఒక్కరిని మరిచి పోకుండా పేరుపేరునా గుర్తుంచుకుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఆపద కాలంలో ఆదుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి అవకాశాలు సీతక్కకు రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు సాయిరాం, కొత్తపల్లి మాజీ సర్పంచ్ కొమ్మ కుమారస్వామి, అయినవోలు దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు జక్కుల రాజు యాదవ్ , కుటుంబ సభ్యులు సిహెచ్ కృష్ణ, ప్రసన్న , సృజన, చిన్నారి తక్షి , కంకణాల శ్రీజిత, మానిని , మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు రామలీల తదితరులు పాల్గొన్నారు.

## జెండా కోసం ప్రాణత్యాగం చేసిన సంస్థ ఏబీవీపీ

### డాక్టర్ కాళీ ప్రసాద్,పరకాల బీజేపీ ఇంచార్జ్



గీసుగొండ జులై 9 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థి శక్తి జాతీయ శక్తి అని ,నేటి విద్యార్థి నేటి పౌరుడే అన్న నినాదంతో జాతీయ భావ జాలాన్ని విశ్వవ్యాప్తం చేసి, భారతదేశ రాజకీయ రూపరేఖలను మార్చిన సంస్థ ఎబివిపి అని పరకాల బిజెపి ఇంచార్జ్ డాక్టర్ కాళీ ప్రసాద్ అన్నారు.జాతీయ జెండా కోసం ప్రాణత్యాగం చేసే సాహసాన్ని విద్యార్థుల్లో నింపగలిగిన జాతీయవాద విద్యార్థి సంస్థ ,అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యావత్ విద్యార్థి లోకానికి డాక్టర్ కాళీ ప్రసాద్ జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## రౌడీ షీటర్స్‌కు కౌన్సిలింగ్

### తొర్రురు సిఐ సంజీవ్, ఎస్ఐ సతీష్



నర్సింహులపేట జూలై 9 సూర్యా మేజర్ న్యూస్.రౌడీ సీటర్స్ కు కౌన్సిలింగ్.తోరూర్ సిఐ సంజీవ్, ఎస్ ఐ సతీష్. మంగళవారం మండల పోలీస్ స్టేషన్ పరిధి లో రౌడీ షీట్ వున్న వ్యక్తులను పోలీస్ స్టేషన్ కి పిలిపించి కౌన్సిలింగ్ చేయడం తో పాటు వారు ప్రస్తుతం ఎం పని చేస్తున్నారు, వారి కేసు స్టేటస్ ఎక్కడెక్కడ తిరుగుతున్నారు, మళ్ళీ వీరి మీద పిటిషన్స్ కానీ, కేసు లు కానీ వచ్చాయా అని ఆరా తీశారు. రౌడీ షీట్ ఉండి మళ్ళీ కేసు లు నమోదు ఐతే పిడి యాక్ట్ పెడతాం అని హెచ్చరించారు.అలానే రౌడీ షీట్ నమోదు జరిగి, కేసు కోర్ట్ లో కొట్టుడు పోయి ఉంటే రౌడీ షీట్ ని పై అధికారుల అనుమతి తో క్లోజ్ చేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిరౌడీ షీటర్స్ పాల్గొన్నారు.

## ఆర్థికసాయం చేసిన కాంగ్రెస్ నాయకులు



గీసుగొండ జులై 9 మేజర్ న్యూస్ (సూర్య): మనుగొండ గ్రామానికి చెందిన ఎంబాడి సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సాయమ్మ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి 5000, కొమ్ము శ్రీకాంత్ 5000 రూపాయల ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం మర్రెడ్డి ,కొమ్ము శ్రీకాంత్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందచేశారు.కార్యక్రమంలో మేకల రాజ్ కుమార్ ,కునమల్ల అనిల్ ,క్రాంతి కుమార్, మాదాసి రాంబాబు, కందికొండ సాంబయ్య,బుస్సాని సాంబయ్య, కందికొండ రాజు కుమార్ ,యంబాడి పరమేశ్వర్,మర్రి చేరాలు,చాపర్తి కనకయ్య, సుడిగె సుధాకర్ ,తోట మహేందర్,పేర్ల రాజ్ కుమార్,మర్రి కోటి, మర్రి యాదగిరి, సరికిటి రాజాలు పాల్గొన్నారు.

### పత్తిలో కాండానికి బొట్టు పెట్టే విధానంపై

# రైతులకు అవగాహన



నర్సింహుల పేటజులై 9 సూర్య మేజర్ న్యూస్.పత్తిలో కాండానికిబొట్టు పెట్టే విధానంపై రైతులకు అవగాహన. మంగళవారం మండలంలోని పడమటి గూడెం గ్రామంలో పత్తి పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతము ఉన్న పరిస్థితుల్లో పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకై కాండానికి బొట్టు పెట్టే కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.కాండం మిద బొట్టు పెట్టడం మోనోక్రోటోఫాస్ 36 శాతం ఎస్.ఎల్ తీసుకొని దానిని నీటితో 1:4 నిష్పత్తిలో లేదా ఇమిడాక్లో ఫ్రిడ్ మరియు నీరు 1:20 నిష్పతిలో కలిపి ఆ ద్రావణం తో పంట విత్తిన 20, 40,60 రోజుల దశలో ప్రత్తి మొక్క కాండానికి మధ్యలో రెండు అంగుళాల మేర బ్రష్ తో పూసి రసం పీల్చు పురుగులను అదుపులో పెట్టవచ్చు దీనినే కాండం మీద బొట్టు పెట్టటం లేదా కాండానికి మందు పూయటం అంటారు. ఈ విధానం వల్ల ఖర్చు తగ్గడమే పరిసరాలకు పర్యావరణాన్ని కి ఎటువంటి నష్టం జరగదు. ఒక రైతు 4 నుంచి 5 ఎకరాల వరకు ఒక రోజుకు పెట్టవచ్చు.రసం పీల్చే పురుగుల నియంత్రణ కోసం అవసరాన్ని బట్టి 1 బై2 మి.లీ మెనోక్రోటో ఫాస్,2 మి.లీ మిథైల్ డెమటాస్, 0.4గ్రాముల ఇమిడాక్లోఫ్రిడ్, 0.2 గ్రా.ఎసిటామిఫ్రిడ్, 0.2 గ్రాముల థయోమిథాక్సామ్ ,1.5 గ్రాముల ఎసిఫేట్ లో ఒక దానిని లీటరు నీటికి కలిపి మొక్క పూర్తిగా తడిచేల పిచికారి చేయాలి. తెల్ల దోమ నియంత్రణ చర్యల్లో భాగంగా 2 మి.లీ. ట్రైజోఫాస్ లేదా 2 మి.లీ ప్రొఫేనోఫాస్ లేదా 1.5 గ్రాముల.ఎసిఫేట్ లేదా 5.0 మి.లీ వేపనూనె లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిసేలా పిచికారి చేయాలిఅని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరు నూర్ల రాములు, ఆరు నూర్ల యాకయ్య, అలువాల మధు, అవి లేనివెంకన్న,గంధసిరి శివలింగంమరియు ఏఈఓ లు కరిష్మా పాల్గొన్నారు.

## గరీబ్ నగర్‌లోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందిస్తున్నాం

### 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివ కుమార్



గీసుగొండ జులై 9 మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని గరీబ్ నగర్ లో వాటర్ సప్లై మరియు పారిశుధ్య పనుల నిర్వహణ,నూతన వాటర్ పైప్ లైన్ల ఏర్పాటు తదితర అంశాలపై స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గరీబ్ నగర్ లోని ప్రతి ఇంటికి శుద్ధమైన మిషన్ భగీరథ నీళ్లు అందించాలని సంకల్పంతో ఎస్సార్ నగర్ నుంచి ఒక పైప్ లైన్ మరియు కీర్తినగర్ మొదటి ట్యాంక్ నుంచి ఇంకొక పైప్ లైన్ ,ఈ రెండు పైప్ లైన్ల ద్వారా గరీబ్ నగర్ లోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా వర్షా కాలం సమీపించిన తరుణంలో మురుగు కాలువలు,మరియు పలు విధులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని మున్సిపల్ జవాన్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోగుల సంజీవ,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ, నాయకులు బొజ్జం తిరుపతి,అశోక్, అంజద్, రవి,రాజారాం, రఫిక్, రామకృష్ణ,రాజేందర్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీస్‌లు ఉన్నారనే ధైర్యం కల్పిస్తున్న ఎస్ఐ ఏటూరు నాగారం తాజుద్దీన్



ఏటూరు నాగారం. జులై 9మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు పోలీస్ వారు ఉన్నారనే ధైర్యం కల్పిస్తున్న ఎస్సై ఏటూరు నాగారం తాజుద్దీన్ ఏటూరు నాగారం మండల కేంద్రంలో మంగళవారం కాలినడకన ఐ టి డి ఎ కార్యాలయం నుండి అర్ టి సి బస్టాండ్.మజీద్ వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తీరు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. లైసెన్స్ లేకుండా ఎవరు కూడా వాహనాలు నడపకూడదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు వెంబడి షాపుల ముందు ఇష్టం వచ్చినట్లు వాహనాలు నిల్పరాదన్నారు. గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ .సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు



## మంత్రి సీతక్క జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పంపిణీ

### ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి

తాడ్వాయి జులై 9మేజర్ న్యూస్ సూర్య: మండలలంలోని కామారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి సీతక్క జన్మది నోత్సవం సందర్భంగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు రేగ కళ్యాణి పేద పిల్లలకు ఉచితంగా నోట్ పుస్తకాలు,పెన్నులు, పెన్సిలు పంపిణీ చేశారు.ఈ సందర్భముగా కళ్యాణి మాట్లాడుతూ ప్రజా నాయ కురాలు సీతక్క జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ,సీతక్క బాటలోనే తను కూడా నడవాలని,సీతక్క ఎన్నో సేవ కార్యక్రమాలతో ప్రజలందరి మన్ననలు పొందిన నిఖ్సాన నాయకురాలు ములుగు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,ప్రతి గడపకు తిరిగి, ప్రతి ఒక్కరి కష్టాల్లో పాలుపంచు కున్న సీతక్కని ఆదర్శంగా తీసుకుని, హంగులకు,ఆర్భాటాలకు పోకుండా పేద పిల్లలకు పుస్తకాలు,నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ అడుగు జాడల్లోనే నా ప్రయాణం అని, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా బ్రతుకుతున్న మరెన్నో జన్మదినోత్సవ కార్యక్రమాలు చేసుకోవాలని,నిండు నూరేళ్ళు ప్రజా సేవలో కోరుకుంటున్ననని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఇవ్వని కాంగ్రెస్ సర్కార్

### రైతుబంధు కోసం ఎదురుచూస్తున్న రైతులు

### అమీనాబాద్ రైతు బంధు గ్రామ కన్వీనర్ అమ్మ రాజేష్



చెన్నారావుపేట జూలై 9 (సూర్య మేజర్ న్యూ స్): వర్షాకాలం ప్రా రంభం అయినప్పటికి ఇప్పటివరకు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా (రైతుబం ధు) అందించలేదని అ మీనాబాద్ గ్రామ రైతు బంధు కన్వీనర్ అమ్మ రాజేష్ అన్నారు. మంగ ళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల పక్షాన ఆనాడు కెసిఆర్ అండగా నిలబడ్డాడన్నారు. పంటల సీజన్ ప్రారంభం కాకముందే పెట్టుబడుల సాయం కింద రైతుల అకౌంట్ లలో రైతుబంధు డబ్బులు జమ చేసేవాడన్నారు. నాడు కెసిఆర్ ఎకరానికి రూ.10 వేలు ఇస్తే రైతులకు బిక్షం వేస్తున్నావు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎకరానికి రూ.15 వేలు ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి మాటలు చెప్పాడే తప్ప చేతల్లో అమలు చేసి చూపించలేదన్నారు. దీన్నిబట్టి చూస్తే కాంగ్రెస్ కు రైతుల మీద ఎంత ప్రేమ ఉందో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఇప్పటికయినా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## కూడా చైర్మెన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ల్యాదల్ల సంపత్



గీసుగొండ జులై 9 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా) చైర్మెన్ గా ఎన్నికైన ఇనుగాల వెంకట్రామ్ రెడ్డిని 15 వ డివిజన్ గొర్రెకుంట గ్రామ పార్టీ అధ్యక్షుడు ల్యాదల్ల సంపత్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణకై రక్షక బటుల సేవలు

### ఎస్ఐ గండ్రతి సతీష్ ను అభినందించిన మండల ప్రజలు

నర్సింహులుపేటజూలై 9 సూర్యా మేజర్ న్యూస్.ప్రజల రక్షణకై రక్షక బటుల సేవలు ఎస్ఐ గండ్రతి సతీష్ ను అభినందించిన మండల ప్రజలు. సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలో గోలబోడకాతండా గ్రామ పంచాయితీ, ధన్ సింగ్ తండా నుండి నర్సింహులపేట మండలకేంద్రానికి వచ్చే దారిలో పెద్దగుంత పడి ప్రమాదకరంగా మారింది. ప్రభుత్వాలు మారిన అధికారుల







పనితీరు మాత్రం మారలేదు.ఈ విషయాన్ని సామజిక మధ్యమాల ద్వారా తెలుసుకున్న ఎస్ఐ సతీష్ తక్షణమే స్పందించారు.ఆ పెద్దగుంతని జేసీబీ సహాయంతో రాళ్ళువేసి, సుమారు 15 ట్రాక్టర్ల మట్టి పోసి మరామత్తులు చేసారు.తమ ఇబ్బందిని గుర్తించి స్పందించిన నర్సింహులపేట పోలీస్ లను ఈ మార్గంలో ప్రయాణం చేసే వందలాదిమంది వాహనదారులు, ప్రజలు అభినందించారు. మంచిపనిచేసారు మీకంతా మంచే జరగాలంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణ , కానిస్టేబుల్ లు శ్రీనివాస్, రమేష్ లు దగ్గర ఉండి తమ స్వంతపనిలా పూర్తిచేయించారు.

## పోస్టల్ ప్రమాద బీమా రూ.41 వేల 713 అందజేత

చెన్నారావుపేట జూలై 9 (సూర్య మేజర్ న్యూస్): పోస్టల్ ప్రమాద భీమా కింద మంజూరైన 41 వేల 713 రూపాయలను బాధితుడికి పోస్టల్ శాఖ అధికారులు మంగళవారం అందజేశారు. గత నెల రోజుల క్రితం మండలంలోని సూర్యపేట తండా గ్రామానికి చెందిన ధారావత్ శ్రీను ఖాదర్ పేట పోస్ట్ ఆఫీస్ లో రూ. 399 తో ప్రమాద భీమా పోస్టల్ ఇన్సూరెన్స్ ను కట్టుకున్నాడు. కొద్ది రోజుల క్రితం అతను చెట్టు పైకి ఎక్కి కొమ్మను నరుకుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. అందుకుగాను పోస్ట్ ఆఫీస్ నందు అతను ప్రమాద భీమా ఇన్సూరెన్స్ చేసినందుకు గాను ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకులో రూ. 41 వేల713 జమ కావడం జరిగింది. బాధితుడు ధారావత్ శ్రీనుకు ఖాదర్ పేట పోస్ట్ ఆఫీస్ లో ఐపిపిబి మేనేజర్ సంపత్, అసిస్టెంట్ మేనేజర్ సునీత, సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సుచందర్, చెన్నారావుపేట సబ్ పోస్ట్ మాస్టర్ పర్ష రాజుకుమార్ లు ప్రమాద బీమా కింద మంజూరైన డబ్బులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట పోస్టల్ సిబ్బంది గుగులోత్ సుమన్, పల్లకొండ క్రాంతి కిరణ్, దొంతి శ్రీకాంత్, నిఖిల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన అభినవ్ భాస్కర్




కాజీపేట,జులై 9,సూర్య న్యూస్: వరంగల్ నగరంలోని 60 వ డివిజన్లో వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంను దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ చైర్మెన్,60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ సందర్శించి ఆయన మాట్లాడుతూ రేపటి మీ బంగారు భవిష్యత్తుకు మెరుగైన కంటి చూపు అవసరమని పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోన్లు,టీవీలకు అతుక్కపోకుండా ఆరోగ్యాన్ని మెరుగుపర్చే ఆటలను ఆడుకోవాలని ఆయన సూచించారు.మీ కంటిచూపును కాపాడేందుకు ఈ కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ ఆయన అన్నారు.అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ నాగపురి అశోక్, డివిజన్ అధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సీనియర్ బిజెపి నాయకులు గంగులోతు రవి,రాజిరెడ్డి, యాదగిరి, ప్రవీణ్, ఓబీసీ సెల్ అధ్యక్షులు రమేష్, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట సతీష్

వెంకటాపురం నూగూరు జులై 9 సూర్య మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో చేర్చిన విధంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట సతీష్ అన్నారు వెంకటాపురం మండలం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తాసిల్దార్ కార్యాలయం లో సీనియర్ యూ డి సి సమ్మయ్యకి మెమోరాండం ఇవ్వడం జరిగింది బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేసే చర్యగా అభివర్ణించారు రు 2 లక్షల వ్యవసాయ రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిటీలను వేసి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రైతు భరోసా 15 వేలు ఆర్థిక తోడ్పాటును అందించాలన్నారు కౌలు రైతుకు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 15 వేలు వ్యవసాయ కూలీలకు 12 వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు



తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని కిషన్ మోర్చా మండల అధ్యక్షులు తోట సతీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అట్లూరి రఘురాం మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ సీనియర్ నాయకులు సంక హేమ సుందర్ వీరభద్రారం భూత అధ్యక్షుడు రాజు,చక్రపాణి యువ మోర్చా కిషన్ తదితరులు పాల్గొన్నారు

## నిర్దేశించుకున్న వన మహోత్సవ లక్ష్యాలను

# నిర్ణీత వ్యవధిలోగా సాధిస్తాం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ వెల్లడి

జనగామ, జూలై 09, మేజర్ న్యూస్: నిర్ధేశించుకున్న వన మహోత్సవ లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలోగా తప్పనిసరిగా సాధిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి జిల్లా ఉన్నతాధికారులతో వన మహోత్సవం, మహిళశక్తి, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల, మైక్రో ఎంటర్ప్రైజెస్, ప్రజాపాలన కార్యక్రమంలో చేపట్టిన పథకాల అమలు, ఫెర్టిలైజర్స్, ధరణి, బదిలీలు వంటి 17 అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపడతామన్నారు. మహిళా శక్తి పథకం పటిష్టం గా అమలు పరిచేందుకు ముందస్తుగా సెర్ప్ మహిళతో, బ్యాంకర్లు తో అవగాహన సమావేశం ఏర్పాటు చేశామని, 460 వి.ఓ.లతో ప్రతి వి.ఓ.కు 25 యూనిట్స్ ఎంపిక కు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు నెలకొల్పుకునేందుకు గుర్తించిన 125 యూనిట్ల వివరాలు అందించామన్నారు. మీ సేవ కేంద్రాలు, పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, క్యాంటీన్ ల ఏర్పాటు, సోలార్ ప్లాంట్స్ నెలకొల్పేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రజా పాలనలో లబ్ధిదారులకు అందించిన గృహ జ్యోతి, మహాలక్ష్మి గ్యాస్ పథకం విజయవంతంగా కొనసాగేలా అమలు తీరును పర్యవేక్షించాలన్నారు. మహిళా శక్తి క్రింద పథకాలను చేపట్టేందుకు రుణాలు ఇవ్వడమే కాకుండా ఒకరోజు వర్క్ షాప్ ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణ ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై నిర్మూలన కు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, ఆర్డీఓ లు కొమరయ్య, వెంకన్న, జడ్పి సి.ఈ.ఓ.అనిల్ కుమార్, డి.ఆర్.డి.ఓ. మొగులప్ప జిల్లా అధికారులు పాల్గొన్నారు.








## పాఠ్యపుస్తకాలలో అమరధామం చరిత్రను పొందుపరచాలి

### పరకాల అమరధామమును సందర్శించిన ములుగు పల్లి ఉపాధ్యాయ బృందం

పరకాల, జులై 09, మేజర్ న్యూస్: హన్మకొండ జిల్లా పరకాల పట్టణం లోని అమర ధామం ను మహా ముత్తారం మండలము ములుగు పల్లి ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగళవారం సందర్శించి అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ములుగు పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మాట్లాడు తూ అమరవీరుల పోరాట పటిమ ఎనలేనిదని, అమరుల స్ఫూర్తిగా ప్రతీ ఒక్కరూ ముందుకు వెళ్లాలని , అమరదామం ను మరింతగా అభివృద్ధి చేయాలని కోరారు. పాఠ్య పుస్తకాలలో అమరధామం చరిత్ర ను పొందు పరచాలని అన్నారు. దాసరి రాజేంద్ర ప్రసాద్,కామిడి సతీష్ రెడ్డి, యాదగిరి,సుధాకర్ రెడ్డి, చంద్రకళ , సంపంగి సదయ్య, నాగ రాజు లు పాల్గొన్నారు.

# వనమహోత్సవం కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి

హనుమకొండ సూర్య ప్రతినిధి ,జూలై 09, మేజర్ న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, పచ్చదనం పెంపొందించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమానికి ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. వనమహోత్సవం, ప్రజాపాలన, సహాయ కేంద్రాలు, మహిళా శక్తి, సీజనల్ వ్యాధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల తో పాటు, ధరణి దరఖాస్తులు, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, ఉద్యోగుల సాధారణ బదిలీలు తదితర అంశాలపై మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. వర్షాలు ఒకింత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం విస్తారంగా కురుస్తున్నందున పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ఇది ఎంతో అనుకూలమైన సమయమని సీఎస్ అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అనువైన స్థలాలను గుర్తించి విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లకు పైగా మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని కార్యోన్ముఖులను చేశారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయించాలని, ఆగస్టు నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా నూటికి నూరు శాతం మొక్కలు నాటేలా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలన్నారు. ముఖ్యంగా అటవీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖలు వనమహోత్సవం విజయవంతంలో క్రియాశీలకపాత్ర పోషించాలని తెలిపారు. గ్రామాలను దత్తత తీసుకుని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా వివిధ వర్గాల వారిలో స్ఫూర్తిని పెంపొందించాలని కలెక్టర్లకు సూచించారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్, సంపద వనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎక్కడైనా లోపాలు ఉంటే సరిదిద్దాలని అన్నారు. నర్సరీలలో అందుబాటులో ఉన్న మొక్కలను అవసరమైన ప్రదేశాలకు చేరవేస్తూ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలో విజయవంతంగా అమలు చేస్తూ, ప్రభుత్వ లక్ష్యం సిద్ధించేలా అంకితభావంతో కృషి చేయాలని సీఎస్ సూచించారు. ఇప్పటికే మహిళలను భాగస్వాములు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల నేతృత్వంలో మౌలిక సదుపాయాల మెరుగుదల పనులు చేపట్టడంతో పాటు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యతలను కూడా మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని గుర్తించారు. మహిళలు ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నారని, మరో నెల రోజుల్లోపు రెండవ జత స్కూల్ యూనిఫామ్ లను కూడా కుట్టించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు డెయిరీ, పౌల్ట్రీఫామ్, క్యాంటీన్ వంటి యూనిట్లు స్థాపించేందుకు, చిన్న తరహా పరిశ్రమలు, స్థానిక పరిస్థితులకు అనువుగా ఉండే వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వ పరంగా తోడ్పాటును అందించాలన్నారు. జిల్లా, మండల సమాఖ్య, డీపీఎంలు, ఏపీఎంలు అందరితో తక్షణమే సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని, మహిళా సంఘాల సభ్యులకు మహిళా శక్తి కార్యక్రమం గురించి క్షేత్రస్థాయి వరకు విస్తృత అవగాహన కలిగేలా చూడాలని, ఈ కార్యక్రమాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని సీ.ఎస్ సూచించారు. అన్ని శాఖలు భాగస్వాములవుతూ, పరస్పరం సమన్వయంతో పని చేయాలన్నారు. మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకునేలా, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని వారికి అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీ రుణ సదుపాయం కల్పించడం, ఉత్పత్తి చేసిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని, 16 రకాల యూనిట్లు ఇందులో భాగమని తెలుపుతూ, ఈ పథకాన్ని జిల్లాలలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని సీ.ఎస్ సూచించారు. ఇదిలా ఉండగా, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని, సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వంటగది, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని, వర్షపు నీరు, మురుగు జలాలు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డెంగీ, మలేరియా, అతిసారా, విషజ్వరాలు వంటి వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆశాలు, ఎ.ఎన్.ఎంలు, ఇతర సిబ్బంది క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా పని చేయాలని, ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. వ్యవసాయ రంగం సంబంధించి ఎరువులకు ఎలాంటి కృత్రిమ కొరత లేకుండా చూడాలని, రైతు భరోసా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు నేస్తం ప్రోగ్రాముల ద్వారా రైతులకు కావలసిన సలహాలు, నూతన సాగు విధానాలపై ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులలో పూర్తి కాని పనులను వెంటనే చేయాలని తెలిపారు. టీచర్ల బదిలీలు విజయవంతంగా జరిపిన విధంగానే, ఉద్యోగుల సాధారణ బదిలీలను కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిబంధనలను పాటిస్తూ ఈ నెల 20 వ తేదీ లోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని సీ.ఎస్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకటరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్ఓ గణేష్, జెడ్పి సీ.ఈ.ఓ విద్యాలత , డీఆర్డీఓ నాగ పద్మజ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు .





# ఘనంగా సీతక్క పుట్టినరోజు వేడుకలు

కన్నాయిగూడెం, జులై 09(మేజర్ న్యూస్ సూర్య ): తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క పుట్టినరోజు వేడుకలను మంగళవారం రోజున కన్నాయిగూడెం మండలంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గిరిజన ఆదివాసి ముద్దుబిడ్డ అయినటువంటి ములుగు జిల్లాకు చెందిన ధనసరి అనసూయ సీతక్క ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఇంకెన్నో జరుపుకోవాలని మండల నాయకులు మరియు జిల్లా అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పుట్టినరోజు వేడుకలకు హాజరై కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ఇన్చార్జి జాడి రాంబాబు, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు అబ్బు





రమేష్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తాటి రాజబాబు,మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం నాగేష్, టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ సాంబశివ, మండల కోఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్ ,మండల టౌన్ అధ్యక్షులు మంగళవారం సత్యం, బొల్లె భాస్కర్,చీదరి సుమన్ ,పళ్ళ లచ్చబాబు, జంగ కృష్ణ, కావేరి రాంబాబు,ముత్తయ్య,నర్సింగరావు లక్కాకుల రామారావు, బిక్షపతి సునార్కని సురేందర్,గడ్డం రవీందర్, సునార్కని ప్రమోద్,మాదాసు రాజేందర్,రాఘవులు, బౌద్ధ సుధాకర్,సుమన్, రాజబాబు సునార్కని భద్రయ్య, కుమ్మరి కుమార్ చి,లువేరు చిరంజీవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా సినియర్ నాయకుడు



తాడ్వాయి జులై 09 మేజర్ న్యూస్ సూర్య: ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి సీతక్క జన్మదినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపి కేకును కట్ చేసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి, సీతక్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఏజెన్సీప్రాంతాల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఉన్నతమైన పదవులు సాధించాలని ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షురాలు పోలబోయిన సృజన,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ భరించలేక కౌలు రైతు మృతి



భీమదేవరపల్లి జూలై 9 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామానికి చెందిన ఏలూరి సునీత వయస్సు 40 సంవత్సరాలు సోమవారం నాడు రాత్రి పురుగుమందు సేవించి మరణించిందని భర్త ఏలూరి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఏలూరి శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తమకు ఒక కుమారుడు ఒక కుమార్తె కలరని కుమార్తెకు వివాహం చేయగా వ్యవసాయ భూమి కూడా లేకపోవడంతో కౌలు రైతుగా జీవిస్తున్నాడు దానితో అతనికి 15 లక్షల రూపాయల వరకు అప్పు అయినదని అది తీర్చలేక తన సొంత ఇంటిని అమ్ముకున్నానని 7 లక్షల రూపాయలకు ఖరీదు జరిగిందని అయినా అప్పులు తీరకపోవడంతో తన భార్య మనస్థాపానికి గురైందని అప్పులు ఎలా తీర్చాలని పరువు పోతుందని తాను చనిపోతానని పలుమార్లు చెప్పిన తనను సముదాయిస్తూ వచ్చానని నెల రోజులలో మొత్తం పైకం చెల్లించి ఇల్లు ఖాళీ చేయవలసి వస్తుందని తన భార్య ఆవేదనతో రాత్రి 10 గంటల ప్రాంతంలో విష గుళికలు మింగి చనిపోయిందని తనకు ఎవరి పైన అనుమానం లేదని శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## రక్తదానం మహాదానం



కురవి,జులై 9 మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ నియోజకవర్గ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేరెడ్యానాయక్ కుమారుడు డోర్నకల్ బి ఆర్ ఎస్ యువజన నాయకుడు మానుకోట జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డి ఎస్ రవిచంద్ర జన్మదిన సందర్భంగా మంగళవారం కురవి మండల యూత్ నాయకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.డోర్నకల్ టిఆర్ఎస్ యువజన నాయకులు పదికాలాలపాటు ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పదిమందికి సహాయపడేలా రక్తదానం చేసినట్లు యువత పేర్కొన్నారు.ఈ రక్తందానం చేసిన వారిలో దుడ్డేల వినోద్ గంగరబోయిన రఘు కల్లెపు పవన్ వెంపటి విజయ్ పిడమర్తి ప్రశాంత్ మహేష్ వినయ్ శరత్ యూత్ నాయకులు ఉన్నారు.

# క్రైస్తవుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

### కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెల్లోషిప్

కేసముద్రం,జూలై 9,మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలో క్రైస్తవులకు ప్రత్యేక స్మశాన వాటిక కొరకు స్థలమును కేటాయించాలని మండలంలోని పాస్టర్స్ ఫెలోషిప్ బాధ్యులు మంగళవారం కేసముద్రం కు వచ్చిన మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కు వినతి పత్రం అందజేశారు.కేసముద్రం లోని క్రైస్తవులు వారి మత విశ్వాసం ప్రకారం చనిపోయిన వారిని గౌరవప్రదంగా సమాధి చేయడానికి ఇప్పటి వరకు ప్రత్యేక స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలం వస్తే ఈ సమస్య మరీ తీవ్రం అవుతుందని, అలాంటి సమయాల్లో పక్క గ్రామాలలో తీసుకుని వెళ్లి చనిపోయిన వారిని సమాధి చేయవలసి వస్తుందని, తమ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మురళి నాయక్ మండల తహసీల్దార్ దామోదర్ తో మాట్లాడి క్రైస్తవ స్మశాన వాటిక కు స్థలము కేటాయించాలని తెలిపారు. తమ బాధను అర్థం చేసుకొని త్వరగా సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే మురళి నాయక్



కు మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పిల్లి కుమారస్వామి, కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అప్పాల పేతురు కృతజ్ఞతలు తెలియజేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో కార్యదర్శి ఎలుక ప్రభుజీవన్,కోశాధికారి జల్లే ఇశ్రాయిల్, ముఖ్య సలహాదారులు పిల్లి సారంగపాణి, ఖాతా ఫిలిప్ ఇస్లావత్ రాజు ఉన్నారు.

# పర్యావరణ హితమై ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి

### అభయాంజనేయ స్వామి ఆలయంలో మొక్కలు నాటిన కార్పొరేటర్
### హిందూ స్మశానవాటికలో నూతన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంఖుస్థాపన
### 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివ కుమార్

గీసుగొండ జులై 9 మేజర్ న్యూస్ (సూర్య ): వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధి కీర్తినగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ మొక్కలు నాటి కాలనీ





లోని స్థానిక సమస్యలు, పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ , కీర్తి నగర్ లోని భక్తులు కాలనీ వాసులు ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉందన్నారు.వర్షా కాలంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఒక పండ్ల , పూల మొక్కలు నాటాలన్నారు.అనంతరం హిందూ స్మశాన వాటికకు ప్రహరీ గోడను నిర్మించడానికి శంఖుస్థాపన చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నంద రమేష్,మాజీ చైర్మన్ రాధ కృష్ణ, స్థానికులు రవితేజ,కమలాకర్, నాగరాజు , శ్యామ్ బాబు, రాజ్ రంజన్ ,గీతారాణీ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన బిల్లులు విడుదల చేయాలి...!

## ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్

కురవి,జూలై 9 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్నం భోజన పథకంలోని పెండింగ్ లో ఉన్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ కురవి మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఎస్ ఎఫ్ ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను సందర్శించి,భోజనం, కూరలను పరిశీలించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.ఈ సందర్భంగా వీరేందర్ మాట్లాడుతూ ..దాదాపు రాష్ట్రంలో 9 నెలల నుండి బిల్లులు విడుదల కాకపోవడం వలన విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన భోజనం పెట్టే పరిస్థితి లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేస్తదని ఉద్దేశంతో ప్రజలు గెలిపించిన విద్యార్థులకు ఏమాత్రం న్యాయం జరగడం లేదన్నారు. మన ఊరు -మన బడి పథకం కింద పనులు మంజూరైన దానిని పూర్తి చేయడం లేదని అన్నారు.పూర్తిచేసిన వారికి బిల్లులు రాక అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ,పనుల పట్ల శ్రద్ధగా ఉండడం లేదు అన్నారు.కాంట్రాక్టర్ మీద చర్యలు




తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు మహేష్, వర్షిత్, అనిల్, ఉజ్జు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## భాజపా నేతల డిమాండ్

గోవిందరావుపేట జూలై 9 (మేజర్ న్యూస్ సూర్య): అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ నేతలు డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గోవిందరావుపేట మండలంలో మండల అధ్యక్షులు మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో మంగళవారం మండల మెజిస్ట్రేట్ ఎమ్మార్వో కి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వీరబోయిన బిక్షం సమక్షంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని బిజెపి కిసాన్ మోర్చా తీవ్రంగా నిరసిస్తున్నది డిమాండ్స్ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయలు వ్యవసాయ రుణాన్ని బేషరతుగా మాఫీ చేయాలి రెండవ డిమాండ్ కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోకి కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా కింద ఖరీఫ్ రబీ కలుపుకొని 15 వేల రూపాయల ఆర్థిక తోడ్పాటు అందించాలి. మూడవ డిమాండ్ కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించాలి, నాలుగో డిమాండ్ వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి 12000 వెంటనే అమలు చేయాలి ఐదవ డిమాండ్ తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజన ను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రారం సురేష్, మూల కుమార్, మండల కార్యదర్శి కందాల రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల సదానందం, బొల్లంపల్లి మురళి, కుసుమ, కిషోర్ అంకిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, బెల్లి లింగయ్య, మూల రంగారెడ్డి, కుక్కని మధుకర్ రెడ్డి, కర్ణగంటి శ్రీకాంత్, వాసం స్వామి, మారబోయిన శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఏబీవీపి ఆవిర్భావ దినోత్సవం

తొర్రూరు జులై 9మేజర్ న్యూస్ (సూర్య): అఖిల భారతీయ విద్యార్థిపరిషత్( ఏబీవీపి )76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈరోజు తొర్రూరు లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి వెంకటేశ్వర కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగధారి సిద్దు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం విద్యార్థుల లో దేశభక్తిని పురిగొల్పి వారిని ఈదేశాభివృద్ధికి పాటుపడేవిధంగా జాతీయ పునర్నిర్మాణం లక్ష్యం గా 1949జులైన ఢిల్లీ యూనివర్సిటీ లో స్థాపించిన ఏబీవీపి,నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం గా ఆవిర్భవించింది అని తెలిపారు.గత దబ్బై ఐదు ఏళ్ళుగా విద్యారంగం లో నెలకొన్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేసి విద్యార్థుల పక్షాన కొట్లాడి అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించిన ఏబీవీపి, హాస్టల్ల దుస్థితి పై, స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్స్, ఉపాధ్యాయ, ఉద్యోగ ఖాళీల భర్తీ వంటి సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా ఎన్నో సామాజిక సమస్యలపై స్పందించి విద్యార్థుల లో సామాజిక స్పృహ కలిగించే కార్యక్రమాలను చేపట్టింది అని తెలిపారు.యూనివర్సిటీలలో తిష్టవేసిన దేశ వ్యతిరేక శక్తులను తరిమి కొట్టి యూనివర్సిటీ లను కాపాడిన ఘనత ఏబీవీపి కే దక్కుతుంది అని, తెలంగాణ ఉద్యమంలో లక్షలాదిమంది విద్యార్థులను పోరాటం లో భాగస్వాములను చేసి ముందుండి కొట్లాడిన ఏబీవీపి, రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించి తెలంగాణ విద్యార్థుల దమ్ము ను అప్పటి యూపీఏ ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది అని, విద్యార్థులు ఏబీవీపి చేపట్టే



అనేక కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఏబీవీపి పూర్వ కార్యకర్తలు డాక్టర్ గుమ్మడవెళ్ళి శ్రీనివాస్,ఏబీవీపి పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె కుమార్, పెండ్యాల గణేష్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఏబీవీపి నాయకులు మహేష్,సాయి,రవి, శివ, మనోజ్, ఇమ్రాన్,హర్ష,అక్షయ,శివాని శిరీష,అనూష,హారతి,సరిత లతో పాటు వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# కలెక్టర్‌ను కలిసిన కుడా చైర్మన్ ఇనగాల

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 09, మేజర్ న్యూస్: కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇనగాల వెంకట్రామిరెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ను కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా గా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ కుడా చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



జఫర్ గడ్ జులై 8 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో ఇటీవల ఈరబత్తిని కాంతం మరణించిగా మంగళవారం కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి, మాజీ సర్పంచ్ కుల్ల మోహన్ రావు, యూత్ కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తాటికాయల రాజేందర్ గ్రామశాఖ అధ్యక్షులు మంచాల అనీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల్ల రాజు ఇల్లందుల మొగిలి జ్యోతి యాకయ్య ఉల్లి శివరాజు మామిడాల మధు బాబు కుక్కల సారంగం సముద్రాల సారంగం అంజన్న కాల్వ అశోక్ తదితరులు ఉన్నారు

# అంతిమ యాత్రలో పాల్గొన్న డాక్టర్ కాళీ ప్రసాద్



పరకాల, జూలై ,09, మేజర్ న్యూస్ (సూర్య): పరకాల నియోజకవర్గం దామెర మండలం పులుకుర్తి గ్రామానికి చెందిన ఎస్. కోటేశ్వరరావు గుండెపోటుతో మరణించగా వారి అంతిమయాత్ర కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ బిజెపి పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పులుకుర్తి గ్రామ బిజెపి పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ , పగడాల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య



వేలేరు జూలై 09 సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను, నిర్వాహకులను ఆదేశించారు. మంగళ వారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలకు సంబంధించిన వంటగది, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాలకు సంబంధించిన వివరాలను ప్రిన్సిపల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే పనులు నాణ్యతగా ఉండాలన్నారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే తమ



దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యార్థులకు, అధ్యాపకులకు సూచించారు. అనంతరం వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఇంచార్జ్ డీఈవో చలపతి రావు, స్థానిక తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## కురుకుల్లా మాతగా దర్శనమిచ్చిన అమ్మవారు





హనుమకొండ, జూలై 07, మేజర్ న్యూస్ : శ్రీ భద్రకాళి దేవస్థానంలో నిర్వహిస్తున్న శాకంబరి నవ రాత్ర మహోత్సవాలలో భాగంగా మంగళ వారం శ్రీ భద్రాకాళి అమ్మవారు ఉదయం కురుకుల్లాగా మాతగా సాయంకాలం భేరుండా మాతగా భక్తుల కు దర్శనం ఇచ్చారు. శ్రీ భద్రకాళి దేవాలయంలో నిర్వహిస్తున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలలో భాగంగా మంగళవారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమై నిత్యాహ్నికం క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు శాకంభరీ ఉత్సవ నిర్వహణలోని నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహా విద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి, ఫోడశ్రీ క్రమాన్ని అనుసరించి ఉదయం కురుకు ల్లాగా సాయంకాలం భేరుండా గాను అమ్మ వారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించారు. కురుకుల్లా మాత కాటుకలాంటి నల్లని చీకటి వర్ణముతో నుండి సముద్ర ము నందు మణిమయమైన నౌకాయానము అతి శీఘ్రముగా జరుపు చూ ప్రారబ్ధవశమున సంసార సాగరము నందు కొట్టుమిట్టాడు తున్న జీవులను తన నౌకయందు ఎక్కించుకొని దరి చేర్చునని తెలిపారు. భేరుండా మాత భక్తులను పాపములను శమింప చేయునని ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు తెలిపారు. కార్యక్ర మంలో ఆలయ ఈఓ కె. శేషుభారతి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**

**ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



భూపాలపల్లి రూరల్ జులై 09 మేజర్ న్యూస్ సూర్య :జిల్లా కేంద్రంలోని జయ శంకర్ ఎకో పార్కు లో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పి కిరణ్ ఖరే తో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీ కిరణ్ ఖరే ఏకో పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాలుష్య నివారణకు ప్రతి ఇంటి ఆవరణలో కనీసం మూడు నుండి ఐదు మొక్కలు తప్పకుండా నాటాలని ఎమ్మెల్యే అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని సింగరేణి, అటవి శాఖ, గ్రామ పంచాయతీ, మున్సిపల్ నర్సరీల ద్వారా గ్రామ, మున్సిపల్ స్థాయిలో ప్రతి ఇంటికి ఉచితంగా మొక్కలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వృక్షాలను మనం రక్షించినప్పుడు అవి తిరిగి మనల్ని రక్షిస్తాయని కాబట్టి పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు కంకణ బద్ధులుగా గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలను నాటాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా విస్తీర్ణం లో అడవి ప్రాంతం ఎక్కువగా ఉన్న జిల్లా అని ప్రభుత్వం సూచించిన విధంగా వనమహోత్సవం ద్వార జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కల నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రహదారుల వెంబడి, ఖాళీ ప్రదేశాలలోను, అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలోను, పాఠశాలల్లోను మొక్కలు నాటాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు.పెద్ద మొత్తంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భూపాలపల్లి జిల్లా రాష్ట్రంలోనే పర్యావరణ సమతుల్యత కలిగిన జిల్లా అని ప్రతి కుటుంబం తమ ఇంటి ఆవరణలో ఖాళీ స్థలాల్లో కచ్చితంగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సీసీఎఫ్ ప్రభాకర్, డీఎఫ్ఓ వసంత,అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, అటవి శాఖ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





# విద్యకు ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే



కేసముద్రం, జూలై 9,మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని,చదువుతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దుతుందని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మండలానికి నూతనంగా మంజూరైన డిగ్రీ కళాశాలను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించడానికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లను మంగళవారం ఎమ్మెల్యే మురళి నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల విద్యాభివృద్ధి కోసం పటిష్టమైన చర్యలు చేపడుతుందని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు.ఇందులో ఐదవ తరగతి నుంచి పీజీ వరకు చదువుతోపాటు వసతి కల్పించి ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కార్యాచరణ అమలు చేస్తున్నారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ను 25 ఎకరాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. ఇందుకోసం అవసరమైన స్థలాన్ని సేకరించడంతోపాటు నిధుల మంజూరు కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణ చదును చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్,మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, అల్లం గణేష్, ఎండి నవాజ్ అహ్మద్, బాదావత్ సుమన్, సేవల్, యశ్వంత్, నూరుద్దీన్,

# కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి పై అనిశ్చితి!

## ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా నాయకులు

భీమదేవరపల్లి జూలై 9 మేజర్ న్యూస్: భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు అధికారంలోకి రావడంతో పూర్వ వైభవాన్ని పొందడం శ్రేణు లకు ఆనందాన్ని ఇచ్చాయి కానీ గ్రామ కమిటీలు మండల కమిటీలు విషయం లో కొంత అనిశ్చితి ఉంది.ప్రస్తుతం కొనసాగుతున్న కమిటీలు ఎలక్షన్ ముం దు అన్ని గ్రామ కమిటీలు మండల కమిటీలను రద్దు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా ప్రస్తుతం కొనసాగుతున్న భాడీల విషయంలో ఎవరికి వారే పెదవి విరుస్తున్నారు కనీసం చిన్న చిన్న ప్రోగ్రాములు ఏర్పాటు చేయడంలో ఆ కార్యక్రమాలలో మాట్లాడటంలో ఏదైనా ఇతర పార్టీల విషయంలో విమర్శన చేయడంలో ప్రస్తుతం ఉన్నటువంటి వ్యక్తులు అందుకు సరిపోరు కనీసం ప్రెస్ మీట్ పెట్టి వారి నాయకుడి పై వచ్చిన ఆరోపణల విషయంలో ఎక్కడ కూడా స్పందించినట్లు దాఖలాలే లేవు అలాంటి వ్యక్తులను మండలాధ్యక్షులుగా కొనసాగించడం సరి అయినది కాదని అంతర్గతంగా చర్చించుకుంటున్నారు.ప్రవీణ్ రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తినే మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారని పార్టీ నుండి ఎటువంటి అధికారిక నియామక పత్రం లేకపోయినా తాను అధ్యక్షుడిగా కొనసాగడం సరి అయినది కాదని ఎటువంటి అధికారిక పత్రం లేకుండా కొనసాగడం పట్ల మాజీలు సైతం తమ తర్వాత ఎవరు కూడా పార్టీ నియమించలేదని వారే తమను నియమించారని చెప్పుకోవడం విడ్డూరమని విమర్శిస్తున్నారు.ప్రతిపక్షాలు టిఆర్ఎస్ నుండి మండల అధ్యక్షుడిగా మండల సురేందర్ వాగ్దాటి కలిగిన వ్యక్తిగా విమర్శనాస్త్రాలను ఎక్కు పెట్టడంలో సరియైన వ్యక్తి అని బి ఆర్ ఎస్ నియమించింది.అదేవిధంగా బిజెపి సైతం మండల అధ్యక్షుడిగా పృధ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను చేపడుతూ మండల నాయకత్వాన్ని బలోపేతం చేయడంలో సరియైన వ్యక్తిని ఎన్నుకున్నారని కానీ కాంగ్రెస్ లో మాత్రమే ఇప్పటికీ ఎవరిని ఎన్నుకోకపోవడం పీసీసీ ప్రెసిడెంట్ ఎన్నికలు అయ్యేంతవరకు లోకల్ బాడీలను ఎన్నికను వాయిదా వేయడం జరుగుపేపర్ నుండి తొలగిస్తానని బెదిరించడం తుందని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి.ఏది ఏమైనప్పటికీ త్వరలోనే మండల అధ్యక్షుడు ఎన్నిక జరగాలని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు.బీఆర్ఎస్ బిజెపి నేతలకు సమ ఉజ్జీగా ఉండే విధంగా నాయకత్వాన్ని ఎన్నుకుంటారని కాంగ్రెస్ శ్రేణులు గుసగుస లాడుతున్నాయి.పాత్రికేయుల విషయంలో కూడా ఇదే అనిశ్చితి ఏర్పడింది ఎవరు ప్రెసిడెంట్ తెలియని పాత్రికేయులు ప్రోటోకాల్ ప్రకారం ఎవరి పేరు ముందు రాయాలో తెలియక తికమక పడుతున్నారని వారిపై కక్ష సాధింపు చర్యగా మిమ్మల్ని పేపర్ నుండి తొలగిస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని కొంతమంది పాత్రికేయులు వాపోతున్నారు అధికార పార్టీతో పెట్టుకోవడం ఎందుకని భయపడుతున్నారు త్వరలోనే కాంగ్రెస్ పార్టీ దీనిపై క్లారిటీ ఇవ్వాలని చాలామంది ఎదురుచూస్తున్నారు.

## కుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఇనగాలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పరకాల కాంగ్రెస్ నాయకులు



పరకాల ,జులై 09, మేజర్ న్యూస్; కుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఇనగాల వెంకట్రామిరెడ్డిని మంగళవారం పరకాల కాంగ్రెస్ నాయకులు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి, బొచ్చు జెమిని, కోడెపాక రాజన్న, మడికొండ సంపత్ , ఏకు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



## మామూనూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి

హనుమకొండ సూర్య ప్రతినిధి , జూలై 09, మేజర్ న్యూస్; మామూనూరు పోలీస్ స్టేషన్ ను మంగళవారం రాత్రి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సిపి ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు అనం తరం పోలీస్ స్టేషన్ లో విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది వివరాలు తెలుసుకోవడంతో పాటు వారు నిర్వహిస్తున్న విధులను సిపి ఆరా తీశారు. ప్రజలకు సేవ అందించేందుకు స్టేషన్ అధికారులు నిరంతరం పోలీస్ స్టేషన్ లో అందుబాటులో ఉండాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## తమిళనాడు బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షుడి హత్యను ఖండిద్దాం

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి -చెప్యాల ప్రకాష్



భీమదేవరపల్లి జూలై 9 మేజర్ న్యూస్ : తమిళనాడు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యను తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండించారు.బహుజన నాయకుని హత్యను దేశవ్యాప్తంగా బహుజన సమాజం మొత్తం ఖండించాలని,బలహీన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంతో పోరాడుతున్న నాయకుడు ఆర్మ్ స్ట్రాంగ్ హత్య చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తూ, దుండగులను కఠినంగా శిక్షించాలని,ఈ హత్య కేసును సిబిఐ చే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూసఫ్,మాడుగుల జయపాల్,వేముల జగదీష్ ,గిరిమళ్ళ చంద్రమౌళి,గంగారపు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య యత్నం చేసుకున్న మైనర్ బాలిక చికిత్స పొందుతూ మృతి

స్టేషన్ ఘనపూర్, జులై 9,మేజర్ న్యూస్(సూర్య): కస్తూర్బా గాంధీ విద్యాలయంలోని హాస్టల్ లో ఉండి చదుకోవడం ఇష్టం లేక ఆత్మహత్య యత్నం చేసుకున్న మైనర్ బాలిక చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన స్టేషన్ ఘనపూర్ మండలం నమిలి గొండ గ్రామంలో చోటు చేసుకుంది.సీఐ ముస్క రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన పెద్దపూండ్ర శ్రీనివాస్ రెడ్డి,స్వాతి రెడ్డి దంపతుల కుమార్తె రితిష (16) అనే మైనర్ బాలిక భీమదేవరపల్లిలోని కస్తూరిభా బాలికల విద్యాలయంలో ఇంటర్ మొదటి చదువుతున్నది.అక్కడ హాస్టల్ ఉండి చదవడం తనకు ఇష్టం లేదని మృతురాలు తన తల్లిదండ్రులతో చెప్పడం జరిగింది.వారు తమ కూతురుకు నచ్చజెప్పి బాలికను విద్యాలయానికి పంపించారు.ఆతరువాత ఆ బాలిక తాను హాస్టల్ లో ఉండనని వాళ్ళ నాన్నకు ఫోన్ చేసి చెప్పడంతో ఆయన వాళ్ళ కూతురును ఇంటికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.ఈ నెల 7 వ తేదీన మృతురాలి తల్లి దండ్రులు పనిపై బయటకు వెళ్లగా ఆ బాలిక తమ వ్యవసాయ బావి వద్ద గడ్డి మందు తాగింది.ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పమని తమ వ్యవసాయ బావి వద్దనుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న బోగిని నాగరాజుకు చెప్పింది.అతని ద్వారా విషయం తెలుసుకున్న తల్లిదండ్రులుమెరుగైన చికిత్స నిమిత్తం తమ కూతురును 108 లో వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లడం జరిగింది.చికిత్స పొందుతూ బాలిక మంగళవారం మృతి చెందడం జరిగింది.మృతురాలి తండ్రి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నామని సీఐ తెలియజేశారు.



## అందరి సహకారంతో అభివృద్ధి చేశాం

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, జూలై 09, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు,అధికారుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం దామెర మండలంలో ఏఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన దామర మండల ఎంపీపీ, జెడ్పిటిసి ,ఎంపీటీసీలు సర్పంచుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీకాలం పూర్తయిన ప్రజా ప్రతినిధులను చల్లా ధర్మారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో పదవి విరమణ సహజమేనని అన్నారు. పరకాల నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధిలో స్థానిక ప్రజా ప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాయని అందులో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ప్రధానమైనదన్నారు. ఉత్తమ సేవలతోనే ప్రజా ప్రతినిధులకు గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. పదవి లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని, రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విష జ్వరాలతో వణుకుతున్న బయ్యారం

**మంచానికె పరిమితమైన మండల ప్రజలు**

**పడకేక్కిన పారిశుద్యం**

**గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో విఫలమైన ప్రత్యేక అధికారులు**

**ప్రమాదకరమైన పరిస్థితిలో పసిపిల్లల ఆరోగ్యం**

**భయందోళనలో బయ్యారం ప్రజలు**

బయ్యారం జూలై 09 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల పరిధిలో జగ్గుతండా, గంగాబజార్, కాకతీయనగర్, వెంకట్రాంపురం, సంగ్యతండా,జగ్నుతండా బాల్యతండ, చొక్లతండ గ్రామల ప్రజలు డెంగ్యూ లాంటి విష జ్వరాలతో వణికిపోతున్నారు. గత వారం రోజులుగా చిన్న, పెద్ద తేడా లేకుండా గ్రామంలోని ప్రజలందరికీ వైరల్ జ్వరాలు దడపుట్టిస్తున్నాయి. పూర్తిగా మంచాన పడ్డ గంగాబజార్, వెంకట్రాపురం ప్రజలను అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం. విష జ్వరాలు వ్యాపించడంలో పారిశుధ్యం లోపమే ప్రధాన కరుణామని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. ప్రత్యేకధికారుల పాలనలో గ్రామపంచాయితీ అధికారులు గ్రామాలను సందర్శించడం మరిచిపోయారని గ్రామస్తులు అక్కడక్కడ మాట్లాడుకుంటున్నారు.ఇదిలా ఉండగా ఇప్పటికే బయ్యారం కాకతీయనగర్ లో ప్రమోద్ రెడ్డి, జగ్నుతండలో భూక్య హస్విక శ్రీ,భూక్య సియాన్ రాథోడ్, ఇస్లావత్ లాలీ,బానోత్ కాంతి, గుగులోత్ లోహిత్, వెంకట్రాంపురం నివాసులు డెంగ్యూతో బాధపడుతున్నాడు. ఏజెన్సీ గ్రామల్లో పల్లెల్లో





పారిశుధ్యం పూర్తిగా లోపించడంతో జ్వర బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. దగ్గు, జలుబు, తలనొప్పి, నీరసం, ఒళ్ళునొప్పులు, వాంతులు, వీరేచనాలు, విష జ్వరాలతో ప్రజలు ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. మురుగు నీటి నిల్వ లేకుండా చర్యలు చేపట్టాల్సిన గ్రామపంచాయతి అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహారిస్తున్నారు. తమకేమి సంబంధం లేనట్లు చోద్యం చూస్తున్నారు. విష జ్వరాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలను పట్టించుకోకపోవడం బాధాకరం. దగ్గు, జలుబు, నీరసం, ఒళ్ళునొప్పులు లక్షణాలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల కు దగ్గరగా ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో మురుగునిరు నిల్వ ఉండటం తో, విపరీతంగా దోమలకు నిలయాలుగా మారినాయి. గ్రామంలో ఇండ్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో చెత్త, చెదారం మరియు విపరీతంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ప్రజలు కొత్త వర్షపు నీరు త్రాగడంతో వాతావరణం లో వచ్చిన కొత్త మార్పుల వలన కొత్తనీటిని త్రాగడం, కొత్త వాతావరణానికి తొందరగా మనిషి శరీరం అలవాటు కాకపోవడంతో వాంతులు, వీరేచనాలు అవుతున్నాయి. చివరికి నిరుపేద ప్రజలు అనారోగ్య సమస్యల మూలంగా ఆర్థికంగా చతికిల పడుతున్నారు. వర్షాకాలం లో ముందుచూపుతో ఆరోగ్యకరమైన జాగ్రత్తలు తీసుకోకపోవడం విష జ్వరాలకు కారణంగా భావిస్తున్నారు. తక్షణమే బయ్యారం మండల పరిధి ఏజెన్సీ గ్రామల్లో అక్కడక్కడా హెల్త్ క్యాంపు లు నిర్వహించాలని, ప్రభుత్వ వైద్యులు అందుబాటులో ఉండి నిరుపేదలకు వైద్య సేవలు అందించాలని, మరియు ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య విషయంలో జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని బాధిత ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తూన్నారు.

# వరద ముంపు ఎదుర్కోవడానికి పటిష్ట చర్యాలు

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

### ఇంజనీరింగ్-ఇన్-చీఫ్ కమిషనర్‌తో

### కలిసి క్షేత్ర స్థాయి పరిశీలనలు

హనుమకొండ, జూలై 09 , మేజర్ న్యూస్ : వరద ముంపు ఎదుర్కోవడానికి ప్రణాళిక బద్ధంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. మంగళవారం ఇంజనీరింగ్-ఇన్-చీఫ్ మొహమ్మద్ జియాఉద్దీన్, కమీషనర్ అశ్విని తాణాజీ వాకడే తో కలిసి మేయర్ వడ్డేపల్లి బండ్, జవహర్ నగర్, అంబేద్కర్ భవన్, హన్మకొండ బస్ స్టాండ్, ములుగు రోడ్ లోగల ప్రభుత్వ ఐ టి ఐ కళాశాల, కొత్త వాడ, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద , కాశీబుగ్గ పద్మ నగర్ కాలనీ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పరిశీలన జరిపిన నేపద్యం లో మేయర్ కమీషనర్ లు నగరం లో భారీ వర్షాల నేపద్యం లో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించగా ఈ ఎన్ సి స్పందిస్తూ తగు సమర్ధవంతంగా నిర్వహించుటకు సూచనలు చేశారు. అనంతరం ఈ ఎన్ సి మాట్లాడుతూ వర్షాకాల తరుణం లో వర్షపు నీరు





సాఫీగా వెళ్లడానికి నాలా వెడల్పు ఎంత విస్తీర్ణం ఉండాలో డిజైన్ చేసి డిపిఆర్ సిద్ధం చేయాలని, కన్సల్టెంట్ ఇచ్చే డైమెన్షన్స్ ప్రకారం నాలల నిర్మాణం విస్తరణ జరగాలని, నగరంలో నీరు నిలిచే ప్రధాన ప్రాంతాలైన అంబేద్కర్ భవన్, హనుమకొండ బస్టాండ్, ములుగు రోడ్డు, పోచమ్మ మైదాన్, దేశాయిపేట ప్రాంతాలలో నూతన సాంకేతికతను వినియోగించి సమీపంలో నీటి సంపులను నిర్మాణం చేసి అందులోకి వరద నీటిని (వర్షపు నీరు)పంపించడానికి వాటి నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఈ ఎన్ సి వడ్డేపల్లి బండ్ బలోపేత స్థితి గతులను గురించి ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ వైపు ప్రాంతం శాఖరాసికుంట పై నుండి వచ్చే వరద నీరు పోతన నగర్ నుండి కింది వైపు వెళ్లడానికి కన్సల్టెంట్ ద్వారా డిజైన్ తయారు చేయించాలని అన్ని నాలా లెవెల్స్ సమాంతరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, మ్యూజికల్ గార్డెన్ పై వైపున ఉండే నాలాను వెడల్పు చేసేలా డిపిఆర్ తయారు చేయాలని అప్పటివరకు ఆక్రమణలు తొలగించి, తాత్కాలికంగా కచ్చా నాలాల ద్వారా నీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఏలుకంటి రాములు, బల్దియా ఎస్ ఈ కృష్ణారావు పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శ్రీనివాస రావు, సీఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈలు రాజయ్య, బి ఎల్ శ్రీనివాసరావు సంజయ్ కుమార్ శ్రీనివాస్ పబ్లిక్ హెల్త్ ఈఈ రాజ్ కుమార్ డి ఈలు రవికుమార్ సంతోష్ బాబు అజ్మీర శ్రీకాంత్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు